క్లుప్తంగా

రోగాల బారిన పడకుండా వ్యాక్సినేషన్



చిన్నారికి వ్యాక్సిన్ వేస్తున్న డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రవీణ్‌కుమార్

కర్నూలు(హాస్పిటల్): శిశువులు ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు వ్యాక్సినేషన్ వేయించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ వై. ప్రవీణ్‌కుమార్ చెప్పారు. శనివారం స్థానిక శ్రీరామనగర్‌లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నాగిరెడ్డి రెవెన్యూ కాలనీలో జరుగుతున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ పుట్టిన బిడ్డ నుంచి 16 ఏళ్ల వయస్సు వరకు పలు విడతలుగా వ్యాక్సినేషన్ పిల్లలకు వేయించాలన్నారు. పుట్టిన బిడ్డ నుంచి షెడ్యూల్ మేరకు టీకాలు ఇవ్వడం వల్ల క్షయ, కంఠసర్పి, అంధత్వం, కామెర్లు, అతిసారం, ధనుర్వాతం, పోలియో, నిమోనియా, కోరింతదగ్గు, హెపటైటిస్ బి వంటి వ్యాధులు రాకుండా నియంత్రించవచ్చునని తెలిపారు. అనంతరం ఆయన శిశువులకు విటమిన్-ఎ ద్రావణాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీఎం ప్రసాద్, ప్రాజెక్టనిస్టుసయ్యద్ ఖలీల్,వైద్యసిబ్బందిపాల్గొన్నారు.

అండగా నిలవండి

కర్నూలు(సెంట్రల్): బీజేపీ పాలనలో కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిన నేపథ్యంలో కాంగ్రెస్‌కు అండగా నిలవాలని ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు బతుకున్న కోరారు. శనివారం ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రైవేటీకరణ నేపథ్యంలో కార్మికులు ఉపాధిని కోల్పోయి రోడ్డున పడ్డారన్నారు. రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అయితేనే కార్మికులకు మంచిరోజులొస్తాయన్నారు.

బీజేపీ మిత్రులను ఓడించండి

కల్లూరు: ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బీజేపీకి మద్దతు ఇస్తున్న పార్టీలను ఓడించాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే ఎం.ఏ గఫూర్ ఓటర్లను కోరారు. శనివారం కల్లూరు అర్బన్ 33వ వార్డులో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పాణ్యం అసెంబ్లీ అభ్యర్థి గౌస్ దేశాయ్, నంద్యాల ఎంపీ అభ్యర్థి లక్ష్మీనారాయణ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టండి

- కూటమికి ఓటుతో బుద్ధి చెప్పండి
- సీఎం వైఎస్ జగన్ హామీలన్నీ నెరవేర్చారు
- ప్రచారంలో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి





కల్లూరు అర్బన్ పరిధిలోని కాలనీల్లో రోడ్‌షో నిర్వహిస్తున్న పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డి, హాజరైన జనం

కల్లూరు: ఈనెల 13న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని ఆ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం కల్లూరు అర్బన్‌లోని మిలటరీ క్యాంటిన్, హౌసింగ్ బోర్డు కాలనీ, డాక్టర్స్ కాలనీ, శాంతనగర్, కిసాన్ నగర్ మీదుగా మాధవి నగర్ (అమ్మ ఆస్పటల్) వరకు రోడ్ షో నిర్వహించారు. భారీగా తరలివచ్చిన ప్రజలకు ఎమ్మెల్యే అభివాదం చేస్తూ ముందుకు సాగారు. మార్గమధ్యంలో స్థానిక నాయకులు, ప్రజలు ఎమ్మెల్యేకు గజమాల, పూలమాలలతో స్వాగతం పలికారు. జై జగన్... జై కాటసాని నినాదాలు మార్మోగాయి. మాధవి నగర్ పార్కు దగ్గర రోడ్డు షోలో ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ వలంటీర్, సచివాలయ వ్యవస్థలతో ఇంటి దగ్గరకు సంక్షేమ పథకాలు అందించామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారన్నారు. జగన్ చెప్పాడంటే తప్పనిసరిగా చేస్తారన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలన్నారు. ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని టీడీపీ నాయకులు తనపై అబద్ధాలు, అసత్యాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. మంచి చేసిన వారిని ప్రజలు ఎల్లప్పుడు గుండెలో ఉంచుకుంటారన్నారు. టీడీపీ మేనిఫెస్టోపై ప్రజలకు నమ్మకం లేదన్నారు. పేదల అభ్యున్నతి కోసం నవరత్నాలు తీసుకువచ్చిన నాయకుడు వైఎస్ జగన్ అన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలతో రాష్ట్రంలో ప్రతి గడపకు లబ్ధి చేకూరిందన్నారు. చంద్రబాబుకు ఓటు వేస్తే మళ్లీ జన్మభూమి కమిటీలు వస్తాయని వారు చెప్పిన వారికే పథకాలు అందుతాయని చెప్పారు. వివక్ష, అవినీతి లేని పాలన కొనసాగాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని సీఎంగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో 21వ వార్డు కార్పొరేటర్ అరుణ, నాయకులు సుకుమార్, గోవర్ధన్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్లు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి



వైఎస్సార్‌సీపీలో చేరుతున్న స్వాములు

ఓర్వకల్లు: ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కాటసాని మాధవీలతరెడ్డి కోరారు. శనివారం సాయంత్రం గుట్టపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. పథకాలు కొనసాగాలంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేసి నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. టీడీపీకి చెందిన వడ్డె బండ స్వాములు, మరో 10 మంది మాధవీలత సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీ నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, ఆర్‌కే రెడ్డి, మహేశ్వర రెడ్డి, పెద్ద సుంకిరెడ్డి, అయ్యపురెడ్డి, ఉప సర్పంచ్ మహబూబ్‌బాషా, అక్బర్‌వలి, గడ్డం శ్రీనివాస రెడ్డి, శంకరయ్య పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే కాటసాని

గడివేముల: మండలంలోని దుర్వేశి గ్రామంలో టీడీపీకి చెందిన 15 కుటుంబాలు శనివారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కందుల సంతోష్, కరుణాకర్, ఆశీర్వాదం,రాజేష్, బాలు, నల్లగట్ల రాజు,జయరాజు, మహేష్, అరుణ్‌కుమార్, షరీ ష్ తదితరులు ఉన్నారు. టీడీపీలో ఎంత కష్టపడినా తగిన గుర్తింపు లేదని.. వైఎస్ జగన్ అమలు చేస్తు న్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి వైఎస్సార్‌సీపీలో చేరినట్లు తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు శంకర్‌రెడ్డి, రమేష్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కాటసాని చొరవతోనే భైరాపురం అభివృద్ధి



మాట్లాడుతున్న భైరాపురం వాసులు

ఓర్వకల్లు: మండలంలో టీడీపీ నాయకులకు ఓటమి భయం వెంటాడుతోంది. గ్రామాల్లో వైఎస్సార్‌సీపీకి లభిస్తున్న ప్రజాదరణ చూసి జీర్ణించుకోలేక టీడీపీ నాయకులు తప్పుడు ప్రచారాలకు పూనుకున్నారు. ఆ పార్టీ తోక పత్రికలు నిత్యం ప్రజలను రెచ్చగొట్టే కథనాలు ప్రచరిస్తూ పత్రికా విలువలను మంటగలుపుతున్నాయి. తాజాగా భైరాపురం గ్రామంలో 'మా గ్రామంలోకి రావొద్దు' అనే శీర్షికన ప్రచురితమైన వార్తను భైరాపురం గ్రామస్తులు తీవ్రంగా ఖండించారు. సర్పంచ్ గంగాధర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు శనివారం నిరసన తెలిపారు. గ్రామంలో దీర్ఘకాలంగా ఉన్న సమస్యలను ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పరిష్కరించారని చెప్పారు. ఈ నెల 8న ఎన్నికల ప్రచారంలో భాగంగా భైరాపురం గ్రామానికి వచ్చారని.. ఆయనకు అన్ని సామాజికవర్గాల నుంచి సంపూర్ణ మద్దతు లభించడంతో జీర్ణించుకోలేని కొందరు వ్యక్తులు కుట్రరాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వాస్తవాలను తెలుసుకోకుండా పచ్చపత్రికలు అవాస్తవాలు ప్రచురించాయని మండిపడ్డారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే కాటసాని విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రామకృష్ణారెడ్డి, గోపాల్‌రెడ్డి, బి.గోకారి, వెంకటరాముడు, సుదర్శనం, స్వాములు, ఉసేనయ్య పాల్గొన్నారు.

ఆర్ కృష్ణయ్యపై దాడి హేయమైన చర్య

కర్నూలు(అర్బన్): జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్యపై రాళ్లతో దాడి చేయడం హేయమైన చర్య అని సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దశాబ్దాలుగా బీసీ ఉద్యమాలను నిర్మిస్తూ బీసీల ఆత్మగౌరవం కోసం అనేక దేశవ్యాప్త ఉద్యమాలు చేపట్టి సఫలీకృతులైన కృష్ణయ్యపై దాడిని ప్రజాస్వామ్యవాదులంతా ఖండిస్తున్నారన్నారు. ఆయన చేసిన అనేక సామాజిక ఉద్యమాల వల్ల పలు సమస్యలకు పరిష్కారం లభించిందన్నారు. రాజకీయాల్లో ఒకరిపై ఒకరు విమర్శించుకోవడం సహజమేనని, అయితే భౌతికదాడులకు పాల్పడడం సరి కాదన్నారు. కృష్ణయ్యపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

రాజశేఖర్.. నాలుకను అదుపులో పెట్టుకో!



మాట్లాడుతున్న ఎంపీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి

ఓర్వకల్లు: జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మల్లెల రాజశేఖర్ నాలుకను అదుపులో పెట్టుకుంటే బాగుంటుందని.. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని వైఎస్సార్‌సీపీ కన్నమడకల ఎంపీటీసీ సభ్యుడు అన్నం సోమశేఖరరెడ్డి హెచ్చరించారు. శనివారం కన్నమడకలలో ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని వేణుగోపాలస్వామి దేవాలయం శిథిలావస్థకు చేరడంతో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా.. స్పందించిన ఎమ్మెల్యే టీటీడీ నుంచి నిధులు మంజూరు చేయించి రెవెన్యూ, పోలీసుల సమక్షంలో ఆలయ పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. అయితే టీడీపీ నాయకుడు రాజశేఖర్ గుప్త నిధుల కోసం ఆలయం పడగొట్టినట్లు ఆరోపణలు చేయడం దుర్మార్గమన్నారు. గుప్త నిధుల కోసమని నిరూపిస్తే దేనికైనా సిద్ధమని సవాల్ విసిరారు. ధైర్యం ఉంటే ఎమ్మెల్యేను రాజకీయంగా ఎదుర్కోవాలని, ఇలా అసత్య ఆరోపణలు, వ్యక్తిగత దూషణలు చేయడం సిగ్గుచేటన్నారు. గ్రామంలో సుంకులమ్మ గుడి పేరు చెప్పుకుని నిధులను బొక్కేసిన సంస్కృతి మీదేనన్నారు. ఆయనతో పాటు అనిల్‌కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్ తిక్కులి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

14న వార్షిక గంగ పుష్కరోత్సవం

మహానంది: మహానంది క్షేత్రంలో ఈ నెల 14వ తేదీన వార్షిక గంగ పుష్కరోత్సవం నిర్వహిస్తున్నట్లు ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి, వేదపండితులు రవిశంకర అవధాని తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది వైశాఖ శుద్ధసప్తమి రోజు గంగాదేవి స్వయంగా మహానందిలో రుద్ర గుండం కోనేరులో స్నానం ఆచరించి పాపాలను పోగొట్టుకుందని మహాశివపురాణంలో పేర్కొన్నారన్నారు. అంతటి పవిత్రమైన పుణ్యతీర్థం మహానందిలోని రుద్రగుండం కోనేరు కావడం ఎంతో విశేషమని అన్నారు. 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే గంగ పుష్కరస్నానం కంటే అధిక రెట్లు పుణ్యఫలం లభిస్తుందని, భక్తులు అవకాశాన్ని వినియోగించుకుని పుష్కరస్నానం చేసి సకల శుభాలను పొందాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల సామగ్రి తరలింపులో పొరపాట్లకు తావివ్వొద్దు



స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న రిటర్నింగ్ అధికారి భార్గవతేజ

కర్నూలు (టౌన్): ఎన్నికల సామగ్రిని తరలించడంలో పోలింగ్ సిబ్బంది ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వరాదని కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి భార్గవతేజ అన్నారు. శనివారం స్థానిక స్పోర్ట్స్ అథారిటీ ఔట్‌డోర్ స్టేడియం డిస్పాచ్ కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఎలాంటి పొరపాట్లు చేయొద్దన్నారు. ఎన్నికల సామగ్రితో పోలింగ్ స్టేషన్లకు తరలివెళ్తున్న పోలింగ్ సిబ్బందికి రవాణా కోసం ప్రత్యేకంగా వాహనాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇప్పటికే సెక్టార్ల వారీగా స్థానిక ఎస్టీబీసీ కళాశాల మైదానంలో సిద్ధంగా ఉంచినట్లు చెప్పారు. అలాగే నగర శివారులోని రాయలసీమ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్‌ను, అలాగే విధులు చేపడుతున్న సిబ్బందితో రిటర్నింగ్ అధికారి మాట్లాడారు. కార్యక్రమంలో కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మోహన్‌కుమార్, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ శ్రీధర్ పాల్గొన్నారు.